పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి

బాన్సువాడ, ఫిబ్రవరి 6: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డీసీహెచ్ఎస్ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. బాన్సువాడ ప్రభుత్వ మాతాశిశు దవాఖానలో మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారిక సంస్థ జెండర్ స్పెషలిస్టు తులసి.. మహిళలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బేటీ బచావో.. బేటీ పడావోలో భాగంగా లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భ్రూణ హత్యల నిర్మూలన, అమ్మాయిలు, అబ్బాయిలు సమానమని వివరించారు. స్త్రీలు హింసకు గురికావొద్దని, ధైర్యంగా జీవించాలని సూచించారు. మహిళలు సహాయం కోసం 181, చిల్డ్రన్ హెల్ప్ లైన్ 1098 నంబర్లను వినియోగించుకోవాలన్నారు. ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో సుజాత, డాక్టర్ శివానీరెడ్డి, ప్రభాలత, ఆరోగ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

కోళ్ల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 6: మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ సోకినందున జిల్లాలోని కోళ్ల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కోళ్ల పెంపకందారులు, పశు సంవర్ధక శాఖ సిబ్బందికి కోళ్లకు వచ్చే వ్యాధులు, ఏవీఎన్ ఇన్సులేజ్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహారాష్ట్ర కామారెడ్డి జిల్లాకు సరిహద్దులో ఉన్నందున కోళ్ల పెంపకందారులు అప్రమత్తంగా ఉంటూ.. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. చనిపోయిన కోళ్లను ఫ్లాట్ ఫామ్‌కు దూరంగా పారేయాలని తెలిపారు. వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ బూస్టర్ వాడాలని సూచించారు. సమావేశంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ సిబ్బంది, కోళ్ల పెంపకందారులతో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీస్ సంగ్వాన్

10న జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ సెలక్షన్స్

కామారెడ్డి, ఫిబ్రవరి 6: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ సోమవారం స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో 11వ జిల్లా స్థాయి యూత్, అండర్-14 క్రాస్ కంట్రీ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలక్షన్స్‌లో ప్రతి పాఠశాల నుంచి ఒక గ్రూప్‌కి ఇద్దరు చొప్పున మాత్రమే హాజరు కావాలని పేర్కొన్నారు. పోటీల్లో 100, 200, 400, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్, జావలిన్ త్రో అంశాలు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులు ఎస్సెస్సీ మార్కుల జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

క్షేత్ర పర్యటనలో పాల్గొన్న విద్యార్థులు

బీబీపేట్, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన కర్ల సిద్ధరాములు పొలాన్ని సందర్శించారు. సేంద్రియ వ్యవసాయంపై ఉపాధ్యాయులు, రైతు వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సంజీవులు, విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేతన బకాయిలు చెల్లించాలి

బాన్సువాడ, ఫిబ్రవరి 6: వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బాన్సువాడ ప్రభుత్వ మాతా శిశు దవాఖాన ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డివిజన్ నాయకుడు దుబాస్ రాములు మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికులకు వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ అమర్‌అలీ, రేణుక, సంతోషిగౌడ్, సురేఖ, సంగీత, కళ్యాణి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

ప్రభుత్వ కాలేజీల్లోనే నాణ్యమైన విద్య

బాన్సువాడ, ఫిబ్రవరి 6: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ కో ఎడ్యుకేషనల్ అధ్యాపకులు జలీల్, యాదాగౌడ్ అన్నారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను వారు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థుల అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలని సూచించారు. కాలేజీలో అనుభవం ఉన్న అధ్యాపకులు ఉన్నారని, ఉచిత ప్రవేశం ఉంటుందని, పుస్తకాలు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కాలేజీలో చదివిన ముగ్గురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు, ఒకరు టీటీసీలో రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంక్ సాధించాడని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఇక్బాల్, రుక్మిణి, మహేశ్, అభిలాష్, దయానంద, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో 'అమ్మ ఒడి'

గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యులు

రాజంపేట, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 'అమ్మ ఒడి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిణి విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ.. గర్భిణులు ప్రతినెలా వైద్యులను సంప్రదించి, పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డాక్టర్ల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. గర్భిణులను పరీక్షించి, అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్‌వైజర్లు మంజూర్, గంగామణి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

ఎస్సైని సన్మానిస్తున్న కాలనీవాసులు

భిక్కనూరు, ఫిబ్రవరి 6: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని ఎస్సై ఆంజనేయులు అన్నారు. భిక్కనూరు దళితవాడలో కౌసల్యాదేవి ఫౌండేషన్, జ్ఞానప్రకాశ్‌రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆయన గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో డప్పు రవి, గోసు స్వామి, భూమయ్య, తాటికొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలు

బాన్సువాడ, ఫిబ్రవరి 6: బాన్సువాడలోని ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో 'మేరా యువ భారత్'లో భాగంగా బాన్సువాడ, నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల యువతకు గురువారం క్లస్టర్ ఆఫ్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, 200 మీటర్ల పరుగు పందెం పోటీలను నిర్వహించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకుడు సురేశ్ రాథోడ్ తెలిపారు. కార్యక్రమం లో కాలేజీ ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, ఎస్ఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, ఎన్‌వైకే వలంటీర్లు చిరంజీవి, కృష్ణ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

నులిపురుగుల నివారణపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

బాన్సువాడ, ఫిబ్రవరి 6: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీన నిర్వహించనున్న అల్బెండజోల్ మాత్రల పంపిణీపై బాన్సువాడలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 19 ఏండ్లలోపు వారందరికీ మాత్రలను పంపిణీ చేయాలని సీడీపీవో సౌభాగ్య సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దయానంద్, రఫత్, వైద్యులు కీర్తి, సమీఉల్లా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీని శుభ్రం చేయిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి భానుశ్రీ

గొట్టుముక్కులలో పారిశుద్ధ్య పనులు

బీబీపేట్ (దోమకొండ), ఫిబ్రవరి 6: దోమకొండ మండలంలోని గొట్టిముక్కుల గ్రామంలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీలు, పేరుకుపోయిన చెత్తాచెదారం, నీటితొట్టిలో పెరిగిన నాచుపై 'పడకేసిన పారిశుద్ధ్యం' అనే శీర్షికతో నమస్తే తెలంగాణలో గురువారం వార్త ప్రచురితమైంది. దీంతో స్పందించిన డీఎల్పీవో శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆదేశాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శి భానుశ్రీ కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయించారు. పలు వార్డుల్లోని డ్రైనేజీలు, నీటి తొట్టిలో ఉన్న నాచును తొలగించారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

నీటితొట్టిని శుభ్రం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుడు

గంజాయి అమ్ముతున్న వ్యక్తి రిమాండ్

బిచ్కుంద, ఫిబ్రవరి 6 : గంజాయిని అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని దెగ్లూర్ గ్రామానికి చెందిన భగత్‌సింగ్ బండారి నాందేడ్ పరిసర ప్రాంతాలనుంచి తక్కువ రేటుకు గంజాయి కొనుగోలు చేసి, బిచ్కుంద, మద్నూర్, దెగ్లూర్ ప్రాంతాల్లో చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం మండలంలోని కందర్‌పల్లి చౌరస్తాలో గంజాయి ప్యాకెట్లు అమ్ముతుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అతడి నుంచి 154గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

లింగంపేట, ఫిబ్రవరి 6: నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని షీ టీం సభ్యులు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, గుర్తుతెలియని నంబర్లనుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, సూచించారు. ఆకతాయిలతో మహిళలు అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతులు, మహిళలు అత్యవసర సమయాల్లో టోల్‌ఫ్రీ 1930, 100, 108, 181 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, షీటీం సభ్యులు శ్రీనివాస్, సుప్రజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Banswada Branch, Dist. Kamareddy** agreed to accord Loan to **Karrewar Bhavani** W/o Karrewar Balaji, Aged 26 Yrs, Occ:Business, R/o H.No.2-26/1, Gundekallur (V) Bichkunda (M), Kamareddy (Dist) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Existing Open Plot bearing No.152 lies in Sy No.176/^B, 179/^B, 176/^A/1, 178/4/B, 178/1/B & 178/2/B of Pothangal Village shivar, Mandal Kotagiri, Dist Nizamabad, within the Gram Panchayat limits of Pothangal, Mandal Parishad Kotagiri, Zilla Parishad Nizamabad, under the jurisdiction of Registration District Nizamabad and Sub District Bodhan **Admeasuring: Plot area 30'-0" X 60'-0" = 200.00 Sq.Yds Bounded as below East :** Open plot No.174, **West :**Open plot No.151, **North:** 30'-0"wide road, **South:**Open plot No.173 & 153
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, ALKAPALLY SHIRISHA D/O. DEVANNA (Old Name) change my Name as GUNJALA TEJA SRI W/o. GUNJALA GANGA SRINIVAS (New name), H.No.3-31, Vill: Ameenapur, Mdl: Velpoor, Dist.Nizamabad-503311, T.S.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలి

● పది పరీక్షల్లో గ్రేడింగ్ ఉండదు ● ఇంటర్నల్‌కు 20 మార్కులు జత ● జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ బల్‌రాం

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 6: పరీక్షలంటే ఎటువంటి భయం వద్దని, విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ బల్‌రాం సూచించారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఆయన పదోతరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదోతరగతి పరీక్షల్లో వచ్చిన పలు మార్పులను వివరించారు. ఈ ఏడాది పరీక్షల్లో విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్ ఇస్తారని, గ్రేడింగ్ కేటాయించరని పేర్కొన్నారు. ఇంటర్నల్‌గా 20 మార్కులు, వార్షిక పరీక్షల్లో 80 మార్కులు ఉంటాయని తెలిపారు. 6 సబ్జక్టులకు ఉన్న ఏడు పరీక్షలు.. ఏడు రోజులపాటు నిర్వహిస్తారన్నారు. పదోతరగతి మెమోరాండంలో విద్యార్థుల పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ముద్రిస్తారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగమూర్తి, కృష్ణారెడ్డి, రామకృష్ణ, దేవదాస్, మాధవి, స్వాతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ బల్‌రాం

11 శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పోరాటం

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 6: మాదిగలకు 11శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుంటోళ్ల యాదయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను అణగదొక్కేందుకు కుట్రలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే ఈనెల 7న తలపెట్టిన లక్షడప్పులు.. వేల గొంతులు సభకు అనుమతులు ఇవ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. 15 లక్షలు ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించి 30 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు 9 శాతం కల్పించడం వారికి తమపై ఉన్న కపట ప్రేమను చూపిస్తున్నదన్నారు. తమకు 11శాతం రిజర్వేషన్లు కల్పించేవరకూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

మోతిబిందు నిర్ధారణ శిబిరం

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 6: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ కంటి దవాఖాన బాన్సువాడ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి సీహెచ్‌సీలో గురువారం ఉచిత మోతిబిందు నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు నేత్ర వైద్య సహాయాధికారి హరికిషన్‌రావు తెలిపారు. 51 మందికి పరీక్షలు చేయగా, ఆరుగురికి మోతి బిందు గుర్తించి, వారిని ఆపరేషన్ కోసం బాన్సువాడ లయన్స్ కంటి దవాఖానకు, దృష్టిలోపం ఉన్న 18 మందికి కంటి అద్దాలు సిఫారసు చేశామని, తెల్లపువ్వు ఉన్న ఇద్దరిని హైదరాబాద్ సరోజినీదేవి కంటి దవాఖానకు పంపామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

లింగంపేట, ఫిబ్రవరి 6: గ్రామ జిరాక్స్, ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకుల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కోశాధికారిగా శ్రీరాం, కార్యవర్గ సభ్యులుగా నరేశ్, వాజిద్, సుబ్బు, ప్రణీత్, గౌతం, ప్రసాద్, గురుప్రసాద్‌ను ఎన్నుకున్నారు.

ప్రణాళికతో చదవాలి

నిజాంసాగర్ ఆదర్శ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

నిజాంసాగర్, ఫిబ్రవరి 6 : మండలంలోని అచ్చంపేట ఆదర్శ పాఠశాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి గురువారం సందర్శించారు. ఆవరణతో పాటు పాఠశాలలో కూలిపోయిన తాత్కాలిక వంటగదిని పరిశీలించారు. కొత్తగా వంటగది నిర్మాణం కోసం కలెక్టర్‌తో మాట్లాడుతానని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పదో తరగతి విద్యార్థులకు ఫైనల్ పరీక్షల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక ప్రకారం చదవాలని, భయపడకుండా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్తీకసంధ్య, తహసీల్దార్ భిక్షపతి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కారు బోల్తా : ఒకరికి గాయాలు

నిజాంసాగర్, ఫిబ్రవరి 6 : టైరు పేలి కారు బోల్తా పడిన ఘటన జాతీయ రహదారిపై గురువారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి బాన్సువాడ వైపు ప్రయాణిస్తున్న కారు సంగారెడ్డి-నాందేడ్-అకోలా జాతీయ రహదారిపై బ్రాహ్మణపల్లి శివారులో టైరు పేలి బోల్తా పడింది. కారు నడుపుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స కోసం బాన్సువాడ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలి

గాంధారి, ఫిబ్రవరి 6: నర్సరీల్లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ప్రతి రోజూ నీరుపోసి సంరక్షించాలని గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్నదని, మొక్కలు ఎండి పోకుండా ప్రతిరోజూ నీరు పోసి సంరక్షించాలని, మొక్కల మధ్యలో కలుపు మొక్కలను తీయించాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు.

మొరం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

గాంధారి, ఫిబ్రవరి 6: అనుమతులు లేకుండా, అక్రమంగా మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని గాంధారి తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎస్సై ఆంజనేయులు గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మండల కేంద్రంతో పాటు చద్మల్ తండా, నేరల్ తండా, బీర్మల్ తండా, పెద్ద గుజ్జుల్ తండా, మహాదేవుని గుట్ట, రామలక్ష్మణ్‌పల్లి తదితర గ్రామాల్లో కొందరు వ్యక్తులు పొక్లెయిన్ల సహాయంతో గుట్టలను అక్రమంగా తవ్వి, ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలిస్తున్నారన్న సమాచారం ఉన్నదన్నారు. గ్రామాల్లోని గుట్టలపై అక్రమంగా మొరం తవ్వకాలు చేపట్టినా, తరలించినా వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నులి పురుగుల దినోత్సవంపై సమావేశం

నిజాంసాగర్, ఫిబ్రవరి 6: నిజాంసాగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నులిపురుగుల దినోత్సవంపై సమావేశం నిర్వహించారు. ఈనెల 10వ తేదీన నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ 400ఎంజీ టాబ్లెట్స్ తప్పనిసరిగా 1నుంచి 19 ఏండ్ల వయస్సువారికి ప్రతి పాఠశాలలో ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రతిపాదనలు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 6: మండల కేంద్రం గోపాలిపేటలో నూతన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.58లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ప్రభాకర్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలో నూతన రహదారి పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలు ధ్వంసమయ్యాయి. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాల మేరకు మూడు కిలోమీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం కోసం కొలతలు వేసి రూ.58 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి పంపించినట్లు చెప్పారు.

అర్హులకే ఇండ్లు కేటాయించాలి

లింగంపేట, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు అర్హులకే కేటాయించాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. లింగంపేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ గృహాలు అనర్హులకు కేటాయిస్తే దానికి గ్రామ కార్యదర్శులే బాధ్యులు అని స్పష్టంచేశారు. ఇంతకు ముందు ప్రభుత్వం నుంచి గృహాలు పొందిన వారు అర్హులు కాదని, శిథిలావస్థకు నివాస గృహాలు చేరిన వారు అర్హులని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీవో మల్హారీ, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 6: ప్రజలకు సప్లయ్ చేసే తాగునీరు నాణ్యతా ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండాలని ఎంపీడీవో ప్రకాశ్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. గురువారం మండలంలోని సద్దల్‌పూర్, దావల్‌మల్కపల్లి, సాతెల్లి, రేపల్లెవాడ గ్రామాల్లో ఆయన తాగునీటి పరిస్థితిని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామ కార్యదర్శులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమీక్షలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినోద్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై సర్వే..

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 6: మండలంలోని జప్తిజాన్కంపల్లి, మేలకుంటతండాలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజ్‌కుమార్ గురువారం నీటి ఎద్దడి సర్వే చేపట్టారు. గ్రామాల్లో తిరిగి నీటి సమస్యను గుర్తించి వివరాలు నమోదు చేసుకున్నారు. జప్తిజాన్కంపల్లిలో ట్యాంకు వద్ద పైప్‌లైన్ పరిశీలించి, లీకేజీలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు శంకర్ నాయక్, ప్రణీత ఉన్నారు.

లింగంపేటలో లీకేజీలు పూడ్చివేయిస్తున్న అధికారులు

లీకేజీలు పూడ్చివేత..

లింగంపేట, ఫిబ్రవరి 6: మండల కేంద్రంలో తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీలను పూడ్చివేయిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి మల్హారీ గురువారం తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ లీకేజీలు గుర్తించి పూడ్చి వేయిస్తున్నామన్నారు. వారం రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్.. ట్యాంకులు శుభ్రం చేయించడంతోపాటు తాగునీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేస్తున్నామన్నారు. ట్యాంకు పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించి,